క్లుప్తంగా

భగవద్గీత అనుబంధ గ్రంథాలు అందజేత



భగవద్గీత గ్రంథాలను పంపిణీ చేస్తున్న సభ్యులు

గుండాల : త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారు రచించిన భగవద్గీత అనుబంధ గ్రంథాలను ఆదివారం మండలంలోని నూనెగూడెం గ్రామంలో కమిటీ సభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో భగవద్గీత చదివి ప్రజలకు అవగాహన కల్పించారు. హిందూ దేశంలో భగవద్గీత చదవని మనిషి, భగవద్గీత లేని ఇల్లు ఉండకూడదనే ధృడ సంకల్పంతో జ్ఞాన ధర్మ ప్రచారం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో భువనగిరి, జనగామ, తొర్రూరు కమిటీ సభ్యులు దేవేంద్ర, లక్ష్మీ నారాయణ, శంకర్, అశోక్, ఉపేందర్, సాయి రాజ్, లత, రాణి, లావణ్య, కవిత, సరిత తదితరులు పాల్గొన్నారు.

ఓటరు స్లిప్పుల పంపిణీ



ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తున్న ఆర్ఐ

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం ఆర్ఐ చిప్పలపల్లి యాదగిరి ఓటరు స్లిప్పులను వీఓఏలతో కలిసి పంపిణీ చేశారు. ఓటరు స్లిప్పులతో పాటు ప్రధాన ఎన్నికల అధికారి రూపొందించిన ఓటరు గైడ్, ఎన్నికల ప్రవర్తన నియమావళిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి వచ్చిన ఓటరు గైడ్‌ను, ఎన్నికల ప్రవర్తన నియమావళిని సద్వినియోగం చేసుకుని స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలి

మోత్కూరు : కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని ఆ పార్టీ తుంగతుర్తి అభ్యర్థి మందుల సామేల్ అన్నారు. ఆదివారం మండలంలోని కొండగడప, పాటిమట్ల, సదర్శాపురం, దాచారం, బుజిలాపురం, దత్తప్పగూడెం, ధర్మాపురం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి మట్లాడారు. బీఆర్ఎస్ ఉద్యమ బిడ్డకు అన్యాయం చేసిందని, 14సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమంలో పని చేసిన తనలాంటి వారిని గుర్తించకుండా వలసవాదులకు టికెట్ ఇచ్చిందన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, మండల మాజీ అధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, నాయకులు పర్రెపాటి యుగేందర్, ఇటిక్యాల చిరంజీవి, కారుపోతుల వెంకన్న, గుండగోని రామచంద్రు, ముద్దం జయశ్రీ, పద్మ పాల్గొన్నారు.

సామేల్‌కు కౌన్సిలర్ విరాళం

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడపకు చెంది నాలుగో వార్డు కౌన్సిలర్ ఎర్రబెల్లి మల్లమ్మయాదయ్య తన ఐదు నెలల వేతనం కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్‌కు విరాళంగా అందజేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం తమ గ్రామానికి వచ్చిన సామేల్‌కు నగదు అందజేసి ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఎర్రబెల్లి కృష్ణ, చేతరాశి కృష్ణ, నోముల రమేష్ పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో అన్నివర్గాలకు న్యాయం

ఆలేరురూరల్ : సీఎం కేసీఆర్ పాలనలో అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని మంతపురి గ్రామంలో మాజీ సర్పంచ్ చెక్కిళ్ల రవీందర్, శంకర్ సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం భిక్షమయ్యగౌడ్ మాట్లాడుతూ.. దేశంలో ఏరాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేయని పథకాలను తెలంగాణ రాష్ట్రంలోనే అమలు అవుతున్నాయన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పరుశ రాములు, సర్పంచ్ పారుపల్లి లావణ్య, చెక్క సూర్యం, వెంకటేష్, నాగరాజు, కొరుటూరి భిక్షపతి, వెంకటేష్ పాల్గొన్నారు.

పాలకుల నిర్లక్ష్యంతోనే మోత్కూరు వెనుకబాటు

మోత్కూరు : నాలుగు మండలాలకు కేంద్రంగా ఉన్న మోత్కూరు మండలం సాగు నీరు, విద్య, వైద్యం పరంగా వెనుకబాటుకు గురికావడానికి పాలకుల నిర్లక్ష్యమే కారణమని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దశాబ్దాలు గడుస్తున్నా, ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా మోత్కూరు, ఆత్మకూరు(ఎం), అడ్డగూడూరు మండలాలకు సాగు నీరు అందించే బునాదిగాని కాల్వ పనులు పూర్తి చేయడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 100పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసి రెగ్యులర్ డాక్టర్లను నియమించాలని కోరారు. ఆయన వెంట పార్టీ మండల కమిటీ సభ్యులు పానుగుల రమేష్, ప్రభాకర్, ముత్తమ్మ, ఎన్నం వెంకట్‌రెడ్డి, గంగయ్య పాల్గొన్నారు.

ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలి

- బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి



భువనగిరి రూరల్ : నమాత్‌పల్లిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి రూరల్ : భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన తనను మరోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం భువనగిరి మండలంలోని నందనం, నమాత్‌పల్లి, ఎర్రంబెల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బూర్ బీరు మల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగాం పాండు, కంచి మల్లయ్య, నీలఓం ప్రకాష్‌గౌడ్, నల్లమాస రమేష్‌గౌడ్, కేశవపట్నం రమేష్, చందుపట్ల రాజేశ్వరరావు, అబ్బగాని వెంకట్ గౌడ్, పుట్ట వీరేష్ యాదవ్, అతికం లక్ష్మీ నారాయణగౌడ్, సర్పంచ్‌లు జక్క కవిత రాఘవేందర్ రెడ్డి, కడమంచి ప్రభాకర్, యశోద, చిన్నం పాండు, ఆంజనేయులు పాల్గొన్నారు.



నాగిరెడ్డిపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న పైళ్ల శేఖర్‌రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

భువనగిరి : బీబీనగర్ మండలంలోని గుర్రాలదండి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు ఆదివారం భువనగిరిలో పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం

భువనగిరి రూరల్ : మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామంలో ఆదివారం మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి గెలవాలని కోరుతూ ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఉడుత శారదా ఆంజనేయులు ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, దొంకేన ప్రభాకర్ గౌడ్, పరమేష్, నర్సింహ, బాలయ్య, సత్యనారాయణ, దొంకేన అశోక్, జిన్న నర్సింహ, ఉడుత కవిత, ఎండి బాబా, గజ్జి నర్సింహ, జిన్న నర్సింహ పాల్గొన్నారు.



యర్రంబెల్లిలో హారతి పట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు

భూదాన్‌పోచంపల్లి : గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి కుమార్తె మన్విత‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని జిబ్లక్‌పల్లిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రావుల శ్రీదేవి శేఖర్‌రెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఆర్ల లింగస్వామి, మాజీ సర్పంచ్ ఆర్ల వెంకటేశం, వల్లమల్ల సత్యనారాయణ, కల్యాకరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆలేరును అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా

- ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య



ప్రచారంలో మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

తుర్కపల్లి: ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆలేరు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలంలోని చౌక్లతండ, పెద్దతండా, బాబ్లనాయక్ తండా, సంగ్యాతండా, జేతురాం తండా, మల్కాపూర్, బీల్యానాయక్‌తండా, బద్దుతండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులంతా నేడు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. రెండు పర్యాయలు బీఆర్ఎస్ పార్టీకి అధికారం ఇస్తే ప్రజలకు రేషన్ కార్డులు రాలేదన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను కాపీ కొట్టి హామీల వర్షం కురిపిస్తున్నారన్నారు. ఇంటికో ఉద్యోగం అన్న ముఖ్యమంత్రి ఇప్పటి వరకు ఏ ఉద్యోగ నోటిఫికేషన్ వేయకపోవడం సిగ్గు చేటన్నారు. నియోజకవర్గంలో గొంగిడి సునీత కుంటుబమే అభివృద్ధి చెందిందన్నారు. పదవులను అడ్డుపెట్టుకుని నియోజకవర్గంలో జరిగిన ప్రతి అభివృద్ధికి 30శాతం కమిషన్ తీసుకుంటున్నారన్నారు. టీడీపీ, సీపీఐ, తెలుగుదేశం పార్టీల మద్దుతుతో నియోజకవర్గంలో మెజార్టీతో గెలుస్తామన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు భాస్కర్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ శంకర్ నాయక్, రాజారాంనాయక్, ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, మోహన్‌బాబు నాయక్, పట్టు నాయక్, అసద్‌బేగ్, బాబు పాల్గొన్నారు.



గిరిజన మహిళలతో మాట్లాడుతున్న అయిలయ్య

ఆర్థికసాయం అందజేత

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన పలువురు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతుండడంతో వారికి బీజేపీ నాయకులు ఆదివారం ఆర్థికసాయం చేశారు. గ్రామానికి చెందిన రాచకొండ బుచ్చయ్యకు రూ.10వేలు, అనంతల రాములుకు రూ.10వేలు, గుండె మారమ్మకు రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో కొండూరు స్వామి, లింగస్వామి, బీర య్య, రమణమ్మ, నిఖిల్, నరేష్, శంకర్ తదితరులున్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి



భువనగిరిటౌన్ : వృద్ధులకు బ్రెడ్ పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని 24వార్డులో ఆదివారం ఇందిరా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లగురుల రఘుబాబు ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటాకి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రదీప్, శ్యాం గౌడ్, ఉదయ్, మాసూద్, శివ, పూర్ణచందర్, యాదగిరి పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.



ఆత్మకూరు(ఎం) : ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ఆదివారం దివంగత ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, సర్పంచ్ జన్నాయికోడె నగేష్ పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం

భూదాన్‌పోచంపల్లి : సామాన్య ప్రజలు, రైతులకు పెద్దపీట వేస్తూ బీజేపీ మేనిఫెస్టో విడుదల చేసినందుకుగాను హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం పట్టణంలో బీజేపీ నాయకులు ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వస్తే వరికి రూ.3100 మద్దతు ధర, సబ్సిడీపై విత్తనాలు, ఎరువుల అందజేత, మహిళా రైతులకు కార్పొరేషన్ ఏర్పాటు, పంటల బీమా, సంవత్సరానికి 4ఉచిత గ్యాస్ సిలిండర్లు, రేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాలు అమలవుతాయన్నారు.



పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

కార్యక్రమంలో శివకుమార్, సుర్కంటి రంగారెడ్డి, రామకృష్ణ, కొంతం శంకర్, రాచకొండ కృష్ణ, పకీర్ రాజేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రమేశ్, శ్రీనివాస్, బస్వయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేసి ఆగం కావొద్దు

- ఆలేరు బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత

బొమ్మలరామారం : కాంగ్రెస్‌కు ఓటేసి ఆగం కావొద్దని ఆలేరు బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం బొమ్మలరామారం మండలంలో తూంకుంట, రంగాపూర్, పెద్ద పర్వతాపూర్, సోలిపేట్, జలాల్‌పూర్, రామలింగంపల్లి, నాగినేనిపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతాంగానికి మూడు గంటల కరెంట్ చాలంటున్న కాంగ్రెస్ నాయకులను ప్రజలెవ్వరు నమ్మొద్దన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన పథకాలతో రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. అన్ని వర్గాలకు మేలు చేస్తున్న బీఆర్ఎస్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానన్నారు. కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుదగాని హరిశంకర్ గౌడ్, ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మచ్చ శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పోలగాని వెంకటేష్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుశంగల సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, మాజీ ఎంపీపీ బొల్లంపల్లి తిరుపతి రెడ్డి, గుర్రాల లక్ష్మా రెడ్డి, ఎంపీటీసీ అనిత ఈశ్వర్ గౌడ్, దామోదర్ గౌడ్, మన్నె శ్రీధర్, వేముల సురేందర్ రెడ్డి, జింకల నరేందర్, తూంకుంట బాల్‌రాజ్, తూంకుంట వెంకటేష్, మహిపాల్ రెడ్డి, సర్పంచ్‌లు పూడూరి నవీన్‌గౌడ్,లక్ష్మి నర్సయ్య, లక్ష్మి, ప్రభాకర్ రెడ్డి, బీరప్ప, రాజన్ నాయక్, కట్టా శ్రీకాంత్ గౌడ్, కొండోజు ఆంజనేయులు, ప్యారారం రాములు, భరత్, మహేష్ గౌడ్ పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న గొంగిడి సునీత



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న గొంగిడి సునీత

బీఆర్ఎస్‌తోనే అందరికి భరోసా

యాదగిరిగుట్ట : కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలు గోస పడాల్సి వస్తుందని.. అదే బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే అందరికి భరోసా ఉంటుందని ఎన్.డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో రాజాపేట మండలం చొల్లేరుకు చెందిన కురుమ సంఘం అధ్యక్షుడు మీస సత్యం, గౌరవ అధ్యక్షుడు మీస బాలయ్య, కోశాధికారి దొడ్డి రాములు, కార్యవర్గ సభ్యులు, అదే విధంగా కుర్రారం గ్రామం నుంచి రాగుల కవిత, నంద శ్రీలత, రాగుల మేఘమాల, బందల లావణ్యలతో పాటు పలువురు, మోటకొండూర్ మండలం ఇక్కుర్తికి చెందిన ఓర్సు కొమురయ్య, బోడ యాదగిరి, కందుల మత్స్యగిరి, మాటూరులోని పెద్దబావికి చెందిన వాకిటి శ్రీనివాస్‌రెడ్డి, వాకిటి మధుసూదన్‌రెడ్డి, బొమ్మలరామారంలో మల్లేబోయిన బాలయ్య, రాసాల మల్లేష్, కర్నకంటి సత్తయ్య, కన్నెయల సత్యనారాయణ, దండు అమరేందర్, జూపల్లి బాబు, తర్ర శ్రీనివాస్, మోటకొండూర్‌లో నల్ల ఉపేందర్, బొట్ల హరికుమార్, వంగపల్లి ఉప్పలయ్య, కొంపల్లి పరుశరాం, గోపి రాజు, వంగపల్లి పవన్ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాల్లో మండల అధ్యక్షులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట : పార్టీలోకి ఆహ్వానిస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిక

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని రాజన్నగూడెం గ్రామంలో బీఆర్ఎస్‌కు నాయకులు, కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రుగౌడ్ ఆధ్వర్యంలో ఆ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఎలిదండి నర్సిరెడ్డి, చల్ల రమేష్, పుచ్చకాయల వెంకట్‌రెడ్డి, బండారి రాంరెడ్డి, అవిలుమల్లు, విక్రమ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బండ నరేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, అనంతరెడ్డి, ఎలుక అవిలయ్య, దేవసరి అంజయ్య, ముత్తయ్య, రంగయ్య, బాలకృష్ణ, నర్సిరెడ్డి ఉన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, బద్దం నాగార్జునరెడ్డి, నర్సింహ, వెంకటనర్సు తదితరులున్నారు.

చౌటుప్పల్ : మండల పరిధిలోని కుంట్లగూడెం గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఆదివారం కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పర్సగోని పాండు, ప్రధానకార్యదర్శి వలకాటి అనిల్‌కుమార్, కోశాధికారి ఈపూరి శేఖర్, వార్డు సభ్యులు వల్లకాటి రమ్య, ఈపూరి కల్పన, మిర్యాల శ్రీనివాస్, కర్నాటి గిరి, బాల విఠల్, సీత మధు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో వెల్గ రాజశేఖర్‌రెడ్డి, గుండు లక్ష్మణ్, వల్లకాటి రామచంద్రం, గుండు నర్సింహ ఉన్నారు.

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో కాట్రేగు నాగరాజు, ఆవనగంటి మల్లేష్, చేగూరి నర్సింహ, క్రిష్ణ, ముఖేష్, చేగూరి నవీన్, అరవింద్, రాజు, కుర్మ బాలు ఉన్నారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు పెద్దులు, పరమేష్, లింగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, నకిరేకంటి రవిందర్ ఉన్నారు.

ఉపాధి అవకాశాలు కల్పిస్తా

భూదాన్‌పోచంపల్లి : ఎమ్మెల్యేగా గెలిపిస్తే విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని సీపీఎం అభ్యర్థి కొండమడుగు నర్సింహ అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్, గూడూరు అంజిరెడ్డి, గడ్డం వెంకటేశం, కోట రాంచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులను గెలిపించాలి

భువనగిరి రూరల్ : ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టులను ఎన్నికల్లో గెలిపించాలని సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ అన్నారు. ఆదివారం మండలంలోని మన్నేవారివంపు గ్రామంలో ఆ పార్టీ అభ్యర్థి కొండమడుగు నర్సింహను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కొండ అశోక్, నాగమణి, మైసయ్య, మోటే ఎల్లయ్య, యాదగిరి పాల్గొన్నారు.

రైతు సంక్షేమం బీజేపీతోనే సాధ్యం



భువనగిరి రూరల్ : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న గూడూరు నారాయణరెడ్డి

- బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి

భువనగిరి రూరల్ : రైతు సంక్షేమం బీజేపీతోనే సాధ్యమని బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అనాజిపురం, రెడ్డినాయక్ తండా, సిరివేనికుంట, బొల్లేపల్లి, ఆకుతోటబావితండా, సురేపల్లి, పచ్చర్లబొడు తండా, నాగిరెడ్డిపల్లి, నందనం, ఏర్రంబెల్లి, నమాత్ పల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీనే ముఖ్యమంత్రి అవుతారన్నారు. పేదలకు రూ.10 లక్షల వరకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందన్నారు. బీజేపీ మేనిఫెస్టో లో రైతులకు బరోసా కల్పిస్తూ వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.3100 కేటాయించారన్నారు. మహిళలకు ఒక శాతానికి వడ్డీ రుణాలు, ఎరువులు, విత్తనాలు రూ. 2500లకే కేటాయింపు, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డుల పంపిణీ, అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు, ఇళ్లను కట్టిస్తామని హామీ ఇచ్చారు. తనను ఎమ్మెల్యే గా గెలిపిస్తే భువనగిరి నియోజకవర్గ కేంద్రంలో సొంత నిధులతో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తానన్నారు. ఐటీ హబ్ ఏర్పాటు చేసి 30 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానన్నారు. మూసీ నది ప్రక్షాళన చేపిస్తానని, రుద్రెల్లి, సంగెం , ఇంద్రియాల బ్రిడ్జి లను కట్టిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ బందారపు లింగస్వామి, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు నరేష్ నాయక్, వల్దాసు రాజు కాల భైరవ, గొల్ల రాములు, నల్లమాస శేఖర్ గౌడ్, క్యాసాని శ్రీనివాస్ యాదవ్, శేకర్, మట్ట ఆంజనేయులు పాల్గొన్నారు.



భువనగిరి రూరల్ : ప్రచారంలో ఓటర్లకు దండం పెడుతున్న గూడూరు నారాయణ రెడ్డి

గూడూరు కుటుంబ సభ్యుల ప్రచారం

బీబీనగర్: మండలంలోని గూడూరులో బీ జేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డిని గెలిపించా లని కోరుతూ కుటుంబ సభ్యులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప స ర్పంచ్ రేణు కానరోత్తమరెడ్డి, కుటుంబ సభ్యులు, ఉ మ, స్రవంతి, లక్ష్మీకల్యాణి, స్ఫూర్తిరెడ్డి పాల్గొన్నారు.



భువనగిరి రూరల్ : దండం పెట్టి ఓటు అభ్యర్థిస్తున్న గూడూరు నారాయణరెడ్డి



బీబీనగర్ : కరపత్రం అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు

కాంగ్రెస్‌తోనే పేద ప్రజలకు మేలు



వలిగొండ : మాట్లాడుతున్న అనిల్‌కుమార్‌రెడ్డి

- భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

వలిగొండ : కాంగ్రెస్‌తోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని అరూర్, జంగారెడ్డిపల్లె, నరసాయగూడెం, నమిలకాల్వ, వేములకొండ, ఎం.తుర్కపెల్లి , ముద్దాపురారం గ్రామాల్లో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో ఏ ఒక్క పథకం సక్రమంగా అమలు చేయలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేయ్యిగుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం వెల్వర్తికి చెందిన వార్డు సభ్యులు, గొల్లపెల్లి, అరూర్, పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంత రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీల పద్మ, తుమ్మల సృజన, తుమ్మల యుగంధర్ రెడ్డి, పసల జ్యోతి, ఎడవెల్లి సత్తమ్మ యాదయ్య, బోళ్ల శ్రీనివాస్, బాతరాజు బాల్ నర్సింహ, పబ్బు ఉపేందర్ బోస్, బద్దం సంజీవ రెడ్డి, గరిసె రవి, చిలుగురి సత్తిరెడ్డి,బతిని సహదేవ, అంజిరెడ్డి, నర్సింహ, సతీష్, ముత్యాలు పాల్గొన్నారు.

అనిల్‌కుమార్ రెడ్డి గెలవాలని పాదయాత్ర

భూదాన్‌పోచంపల్లి : భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి గెలవాలని కోరుతూ పోచంపల్లి పట్టణ కేంద్రం నుంచి బీబీనగర్ మండలం పడమటి సోమారంలోని శ్రీ బస్వలింగేశ్వర స్వామి వరకు ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి రావుల అనిల్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు భారత లవకుమార్, బందారు ప్రకాశ్‌రెడ్డి, భారత వాసుదేవ్, నారి మహేశ్, పాక రమేశ్, మచ్చ శేఖర్, నవీన్, శేఖర్ పాల్గొన్నారు.

కుంభం అనిల్‌కుమార్ రెడ్డి సతీమణి ప్రచారం

బీబీనగర్: మండలంలోని జైనపల్లి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సతీమణి కిరణ్‌జ్యోతి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి, మధు, బాలనర్సింహ, శ్రీనివాస్, కరుణాకర్, మహేష్, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని కునూరు గ్రామ ఉపసర్పంచ్ గుండ్ల శ్రీనివాస్ భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో ఆదివారం స్థానికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పాశం శివానంద్, నాగరాజు, గోపి, సుధాకర్ పాల్గొన్నారు. అదేవిధంగా వడపర్తి గ్రామానికి చెందిన యువకులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో వడపర్తి సర్పంచ్, పార్టీ మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, చీమలకొండూరు సర్పంచ్ జిలుగు సతీష్‌పవన్ పాల్గొన్నారు.